అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
# విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RN TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :59 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ 30 ఆదివారం నవంబర్ 2025

# ఏపీకి ‘దిత్వా’ తుపాను ముప్పు..

**-3 జిల్లాలకు రెడ్ అలర్ట్!-నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న దిత్వా తుపాను**
**-నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ-తీరం దాటకుండా సముద్రంలోనే బలహీనపడనున్న తుపాను**
**-రాగల మూడు రోజులు ఏపీలో భారీ నుంచి అతి భారీ వర్షాలు -మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని అధికారుల హెచ్చరిక**

నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న ‘దిత్వా’ తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రాగల మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముందుజాగ్రత్త చర్యగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. తుపాను తీరం దాటే అవకాశం లేనప్పటికీ, తీరం వెంబడి కదులుతూ బలహీనపడనుందని, దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో కుండపోత వర్షాలు తప్పవని స్పష్టం చేసింది.
శనివారం మధ్యాహ్నం నాటికి ఈ తుపాను చెన్నైకి దక్షిణంగా 330 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది ఉత్తర-వాయవ్య దిశగా కదులుతూ ఆదివారం ఉదయానికి ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా తీరాలకు సమీపంగా రానుంది. తుపాను ప్రభావంతో ఆదివారం నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు, ప్రకాశం, అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ



కేంద్రం తెలిపింది. సోమ, మంగళవారాల్లో కూడా పలు జిల్లాల్లో భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది.తీరం వెంబడి గంటకు 80 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. సముద్రం అలజడిగా మారడంతో సోమవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. కృష్ణపట్నం పోర్టుకు మూడో నంబరు, విశాఖ, మచిలీపట్నం, కాకినాడ సహా ఇతర పోర్టులకు రెండో నంబరు ప్రమాద హెచ్చరికలను కొనసాగిస్తున్నారు

## ఏపీ తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయిప్రసాద్

**-2026 మార్చి 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరణ**
**-ప్రస్తుత సీఎస్ కె.విజయానంద్‌కు మూడు నెలల పదవీకాలం పొడిగింపు**
**-పది మంది డిప్యూటీ కలెక్టర్లకు పోస్టింగ్‌లు ఇస్తూ మరో ఉత్తర్వు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి జి.సాయిప్రసాద్ నియమితులయ్యారు. ఆయన 2026 మార్చి 1వ తేదీ నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవీకాలాన్ని ప్రభుత్వం మరో మూడు నెలల పాటు పొడిగించింది. దీనితో ఆయన 2026 మార్చి 28 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ పొడిగింపునకు సంబంధించి జీవో నంబర్ 2230ను ప్రభుత్వం విడుదల చేసింది.మరోవైపు రాష్ట్రంలో పది మంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228ను ప్రస్తుత సీఎస్ విజయానంద్ విడుదల చేశారు. పరిపాలనాపరమైన ఈ మార్పులపై ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేయడంతో స్పష్టత వచ్చింది.

## అమరావతి రైతుల సమస్యల పరిష్కారానికి

# త్రిసభ్య కమిటీ భేటీ

**-వాస్తు సమస్యలున్న రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయింపు**
**నెల రోజుల్లో హెల్త్ కార్డులు, పెన్షన్ల సమస్యల పరిష్కారానికి హామీ**

రాజధాని అమరావతి రైతుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ తొలిసారి సమావేశమై కీలక అంశాలపై చర్చించింది. ఈ భేటీలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, ప్లాట్ల కేటాయింపులో సమస్యలు, ఆరోగ్య పథకాలు, పెన్షన్ల పునరుద్ధరణ వంటి అంశాలపై కూలంకషంగా చర్చించారు.సమావేశం అనంతరం పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాజధాని పరిధిలో 1286 ప్లాట్లకు వీధిపోటు సమస్యలు ఉన్నాయని, మరో 156 మంది రైతులు వాస్తుపరమైన కారణాలతో అసంతృప్తిగా ఉన్నారని గుర్తించినట్లు తెలిపారు. వాస్తు సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించేందుకు అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. నిలిచిపోయిన హెల్త్ కార్డులు, పెన్షన్ల వంటి సమస్యలను నెల రోజుల్లోగా పరిష్కరించే



దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసైన్డ్, లంక భూముల సమస్యలను మిగతా భూముల నుంచి వేరు చేసి, కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని వివరించారు.మంత్రి నారాయణ మాట్లాడుతూ.. జరీబు-నాన్ జరీబు, గ్రామకంఠం భూముల సమస్యలపై కూడా సమగ్రంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. వచ్చే కేబినెట్‌లోనే అసైన్డ్, లంక భూముల సమస్యలపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. రాజధాని గ్రామాల్లో హెచ్‌డీ లైన్లు, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రతి రెండు వారాలకు ఒకసారి వారితో సమావేశమవుతామని త్రిసభ్య కమిటీ ప్రకటించింది.

## తిరుమల కల్తీనెయ్యి కేసు మరో 11మందిని నిందతులుగా చేర్చిన అధికారులు



తిరుమల,నవంబర్29(
తితిదే కల్తీ నెయ్యి కేసులో సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ వేగవంతం చేసింది. కేసు నమోదు చేసిన సమయంలో 15 మందిని, ఆ తర్వాత 9 మందిని నిందితులుగా పేర్కొన్న సిట్.. తాజాగా మరో 11 మందిని నిందితులుగా చేరుస్తూ నెల్లూరు ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసింది. వారిలో ఏడుగురు తితిదే ఉద్యోగులు ఉన్నారు. 2019-2024 మధ్య తితిదే కొనుగోలు విభాగంలో పని చేసిన జీఎంలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లపై సిట్ కేసులు నమోదు చేసింది. గతంలో జీఎంలుగా పని చేసిన జగదీశ్వర్‌రెడ్డి, మురళీకృష్ణ, ఎస్వీ గోశాల పూర్వ డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి ఇందులో ఉన్నారు. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు పేర్కొన్న నిందితుల సంఖ్య 35కి చేరింది. వారిలో 10 మందిని అరెస్టు చేశారు.

# మర్దగుడ నుంచి పటక దవడ తారోడ్డు పనులు వేగవంతం చేయాలని గిరిజనలు డిమాండ్








అక్షర విజేత అనంతగిరి.

ఆనంత గిరి మండలం మర్ధ గుడ గ్రామం నుంచి రాజుపాక, పటక దవడ గ్రామం వరకు రహదారి సౌకర్యం లేక అటుగా నాలుగైదు గ్రామాల గిరిజనులు అనేక ఇబ్బందులకు గురౌవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కొన్ని కోట్ల నిధులు మంజూరు చేసిందని, రోడ్డు పనులు మాత్రం నల్లేరు మీద నడకలా జరుగుతున్నాయని, అటుగా రాక పోకలు సాగించే గిరిజనులు ప్రభుత్వ పై మండి పడుతున్నారు. మర్ధ గుడ గ్రామం నుంచి పటక దవడ గ్రామం వరకు అనంతగిరి పరిధిలోకి చెందినదని, పటక దవడ నుంచి బూర్జ పంచాయతీ హుకుంపేట మండలానికి చెందినదని, హుకుంపేట మండలం చేరుకోవాలి అంటే సుమారు 16 కిలోమీటర్ల దూరం వుంటాదని, మొందా తుఫానికి మట్టి రోడ్డు పూర్తిగా శిదిలమై కోతలకుగురై పూర్తిగా పాడయ్యిందని, అనంతగిరి మండల కేంద్రం చేరుకోవాలన్న, హుకుంపేట మండలం వెళ్ళాలన్నా రోడ్డు శిదిల మవ్వడంతో ఎటు వెళ్లలేక గ్రామాల్లోనే ఉండే పరిస్థితని, అవసరమై కాలినడకే శరణ్యమని, ఆరోగ్యం పట్ల ఎటువంటి సమస్యలు వచ్చిన, అటు అనంతగిరి మండలం గాని, ఇటు హుకుంపేట మండల కేంద్రం గాని చేరుకోలేని పరిస్థితని, ఎటు వెళ్లాలి అన్న మార్గం లేకపోవడంతో రవాణా కష్టాలు అధికమయ్యాయని, అనంతగిరి మండలం దగ్గర కావడంతో నిత్యం వారు కావలసిన ముడి సరుకులు వారపు సంత రోజు కాలినడకని వెళ్లి కొనుగోలు చేసుకుంటున్నట్లు వారు తెలుపుతున్నారు. పటక దవడ గ్రామం నుంచి బూర్జ గ్రామం చేరుకొని అక్కడ నుంచి మండల కేంద్రం హుకుంపేట వెళ్లాలంటే చాలా దూరంగా ఉంటాదని, పటక దవడ పాఠశాలకు, అంగన్ వాడికి చిన్నారులకు అందించే మిడ్ డే మీల్స్ సరుకులకు నానా ఇబ్బదులు పడి తీసుకు వచ్చే పరిస్థితి ఎదురౌతుందని, పటక దవడ గ్రామంలో పాఠశాల భవనం లేకపోవడంతో చర్చిలో పాఠశాల నిర్వహించడం జరుగుతుందని, మధ్యాహ్న భోజన పథకం మిడ్డే మీల్స్ నిర్వహకులు ఇంటి ఆవరణలో జరుగుతుందని, ఉపాధ్యాయురాలు జ్యోతి తెలిపారు. హుకుంపేట మండల పరిధి బూర్జ పంచాయతీ పటక దవడ గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలు విధులు నిర్వహిస్తున్న రోడ్డు సౌకర్యం లేక అనంత గిరి మండలానికి పటక దవడ గ్రామం పాఠశాల దగ్గర కావడంతో రోజు పాఠశాలకు అనంతగిరి నుంచి రాకపోకలు సాగిస్తున్నామని, ఇంటుగా రహదారి కూడా పూర్తిగా శిథిలమయ్యిందని, రహదారి మార్గం పూర్తిగా శిథిలం కావడంతో రాకపోకలకు సమస్యగా మారిందని ఆమె అన్నారు. అటుగా రాకపోకలు సాగించే గ్రామస్తులు అప్పారావు, అర్జున్ తదితరులు తెలుపుతున్నారు. ఈ మధ్య కురిసిన వర్షాలకు బూర్జ నుంచి పటక దవడ, పటక దవడ నుంచి మర్దగుడ వరకు రోడ్డు పూర్తిగా శిథిలమైందని, ద్విచక్ర వాహన దారులు నిత్యం రాక పోకలు సాగించే గిరిజలు తెలుపుతున్నా రు. రహదారి మంజూరైన రోడ్డు పనులు కొనసాగటం లేదని అక్కడక్కడ మెట్టలు పరిచి విడిచి పెట్టారని, రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అటుగా గ్రామాల గిరిజనులు వాపో తున్నారు. రహదారి నిర్మాణ పనులు నాయకులు అధికారులు త్వరగా చేయించకపోతే డిప్యూటీ సీ.ఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కలవడానికి సిద్ధంగా ఉన్నామని, డిప్యూటీ సీఎం రహదారి పనులు వేగంగా చేయిస్తారనే నమ్మకంతో తొందరలోనే డిప్యూటీ సీఎంను కలుస్తామని అటుగా రాక పోకలు సాగించే గ్రామ గిరిజనులు తెలుపుతున్నారు. వేణుగోపాలరావు అందించిన వివరాలు

ట్రైబల్ వెల్ఫేర్ ఈ.ఈ వేణుగోపాల రావు అందించిన వివరాలు బూర్జ నుంచి పటక దవడ గ్రామం వరకు 6.8 కోట్ల నిధుల షేంక్షన్ అయ్యిందని, స్టేట్ వైడ్ బిల్స్ లేక రహదారి పనులు నెమ్మదించాయని, 2025 డిసెంబర్ 15 లోపు మొదటి విడత బిల్లులు చేయడానికి ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని, 15 తర్వాత పనుల్లో వేగవంతం పెరుగుతాదని ఆయన తెలిపారు. పంచాయతీ రాజ్ డి.ఈ.ఈ రామమ్ అందించినవి మరదలా నుంచి పటక దవడవరం 2.30 కోట్లు మంజూరు అయ్యాయని, తొందరలోనే మొదటి విడత బిల్లులు అవుతాయని పనులు వేగవంతం చేయిస్తామని ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి పార్టీ క్యాడర్ సమిష్టి కృషి చేయాలి

## -ఏఐసీసీ సంయుక్త కార్యదర్శి సుశాంత్ మిశ్రా

పాయకరావుపేట,(అక్షర విజేత)
కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి
పార్టీ క్యాడర్ సమిష్టి కృషి చేయాలని ఏఐసిసి సంయుక్త కార్యదర్శి సుశాంత్ మిశ్రా పిలుపు నిచ్చారు. అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి నియామకానికి సంబంధించి పార్టీ శ్రేణుల అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట
నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ మారుతి నారాయణ చక్రవర్తి ఆధ్వర్యంలో
పట్టణంలో గల లింగాల కాలనీలోని ఆయన స్వగృహం వద్ద
శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏఐసిసి సంయుక్త కార్యదర్శి
సుశాంత్ మిశ్రా మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం జాతీయ కాంగ్రెస్ పార్టీ అధినేత,ఎంపీ రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.
ఇందులో భాగంగానే ఆయన దేశ వ్యాప్తంగా నిర్వహించిన జోడో యాత్ర ద్వారా ప్రజా సమస్యలపై పోరుబాట చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.దొంగ ఓట్లతో మోడీ ప్రభుత్వం కేంద్రంలో అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు.
ఓటు చోరీపై జాతీయ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ రాజీలేని పోరాటం చేస్తున్నారన్నారు.
కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు విధిగా కృషి చేయాలని
ఏఐసిసి సంయుక్త కార్యదర్శి
సుశాంత్ మిశ్రా పిలుపునిచ్చారు.
పాయకరావుపేటజి
నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ మారుతి నారాయణ చక్రవర్తి తన ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో
పీసీసీ ప్రధాన కార్యదర్శి
మేడా సురేష్,కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మీసాల సుబ్బన్న,రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి గోవిందు
జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ఎస్ వి సత్యనారాయణ, కార్యదర్శి పోలవరపు అప్పలరాజు,జిల్లా ఓబీసీ అధ్యక్షులు బొంతు రమణ,రీచర్చ్
కో ఆర్డినేటర్ భాను మూర్తి యాదవ్,
పాయకరావుపేట, నక్కపల్లి,కోటవురట్ల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోర్త సింహాచలం,ప్రగడ చక్రధర్,నడిమిల్లి నూకరాజు,మండల కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ కక్కల నూకరాజు,వైస్ చైర్మన్ జగన్నాథం సహా ఆపార్టీ నాయకులు,
కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా చేసేంతవరకు పోరాటం ఆగదు

## -పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే ఆదోని ని జిల్లా చేయాలి

## -రాయలసీమ విద్యార్థి సంఘాలు డిమాండ్





అక్షర విజేత ఎమ్మిగనూరు

కరువు వలసలకు నిలయం అయినా పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే ఆదోని ని జిల్లా చేయాలి అని రాయలసీమ విద్యార్థి సంఘాల నాయకులు కృష్ణ, ఖాజా, ఆఫ్రిది, రఘు లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు లో స్థానిక కార్యాలయం నందు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు, అనంతరం వారు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో అత్యంత వెనుకబడిన కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలి అన్న , విద్య వైద్యం అందాలన్నా పరిశ్రమలు రావాలన్న ఆదోని ని జిల్లా గా ప్రకటించాలి వారు డిమాండ్ చేశారు ముఖ్యంగా ఆదోని డివిజన్లో వలసలు కరువు తగ్గి పేద బడుగు బలహీన వర్గాల బ్రతుకులో మారాలంటే ఆదోని జిల్లా చేయాల్సిందే అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే రాష్ట్ర మంత్రి టీజీ భారత్ సొంత ప్రాంతమని చెప్పుకునే ఆదోనిని కొత్త జిల్లా చేయాలని స్పందించకపోవడం ఆశాస్పదమని వారు అన్నారు ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఆదోనిని కొత్త జిల్లాగా చేసేంతవరకు పోరాటం ఆగదని ఇంకా పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు సోమన్న ఇర్ఫాన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



# పౌర హక్కుల పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

## -తహసిల్దార్ ఎస్ఎ మహేశ్వరరావు

## -శ్రీరాంపురంలో పౌర హక్కుల అవగాహన సదస్సు

పాయకరావుపేట (అక్షర విజేత) :
సమ సమాజ స్థాపనలో భాగంగా కుల వివక్ష, అంటరానితనం వంటి రుగ్మతలను పారద్రోలడం కోసం పౌర హక్కుల పరిరక్షణ ప్రతీ ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని
స్థానిక తహసిల్దార్ ఎస్ఎ మహేశ్వరరావు పిలుపునిచ్చారు.ప్రతీ నెలా ఆఖరు పని దినం నాడు నిర్వహించే పౌర హక్కుల సమీక్షా కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో గల ఎస్సీ కాలనీలోని సామాజిక భవనంలో నిర్వహించిన పౌర హక్కుల (సివిల్ రైట్స్) సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగాముందుగా ఆయన గ్రామంలో అగ్రవర్ణాల నుంచి ఎక్కడైనా కుల వివక్ష సహా రెండు గ్లాసుల విధానం తదితర కుల నిర్మూలన సమస్య తలెత్తుతుందా అని కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు.దీనిపై స్పందించిన కాలనీవాసులు అటువంటి అసాంఘిక, కుసంస్కృతి సమస్యలు గ్రామంలో ఎక్కడ తలెత్తలేదని సమాధానం ఇవ్వడంతో ఆయన తన సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మహేశ్వరరావు మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు పౌరహక్కుల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సూచించారు.కుల వివక్ష, నిర్మూలనలో భాగంగా హరిజన బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వం కల్పిస్తున్న సివిల్ రైట్స్ అవగాహన సదస్సులను కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మహేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.ఇందులో భాగంగా ఆ గ్రామంలోని దళిత వాడలో ఉన్న డ్రైనేజీ సమస్య సహా వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలని ఆ కాలనీవాసులు తాహసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు.దీనిపై స్పందించిన ఆయనపంచాయతీ అధికారులకు తెలియజేయడం ద్వారా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తహసిల్దార్ మహేశ్వరరావు కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ త్రినాధరావు, సాంఘిక సంక్షేమ వసతి గృహం అధికారి కె.నాగార్జున, వీఆర్వో నూకరాజు సహా ప్రజా ప్రతినిధులు,కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు

# బలుసులమ్మ జాతరకు ముహూర్తం ఖరారు





తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం గ్రామదేవత బలుసులమ్మ తల్లి జాతరను 2026 మార్చి 12న ఘనంగా నిర్వహించేందుకు ముహూర్తం ఖరారు చేసామని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. బలుసులమ్మ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. 20 సంవత్సరాల తర్వాత జాతరను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు. జాతరలో భాగంగా మార్చి 27న అఖండ కుంభ నివేదన, అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జాతర నిర్వహణకు నియోజవర్గంలోని అన్ని గ్రామాల నుంచి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. జాతర నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. 40 ఏళ్ల తర్వాత 2014 లో బలుసులమ్మ వారి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. నాడు ఈవని రామచంద్ర ఘనాపాటి ఆధ్వర్యంలో ఉత్సవాలు జరిగాయన్నారు. తాను మున్సిపల్ చైర్మన్ గాను, ఎమ్మెల్యేగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తిరిగి మార్చి 12 నుంచి 15 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు 22 న నివేదనలు, 27న మహా కుంభాభిషేక ఏర్పాటు చేశామన్నారు. తాడేపల్లిగూడెం ఆడపడుచులు పండుగ వాతావరణంలో జాతరను నిర్వహించేందుకు కనివినీ ఎరుగని రీతిలో ఏర్పాటు చేస్తామన్నారు. జాతర కమిటీలు అందరిని భాగస్వాములను చేస్తామన్నారు. జాతరను అందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం లో రామచంద్ర ఘనాపాటి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, ఆలయ చైర్మన్ శ్రీరంగ అంజి, ఆకాశపు స్వామి, జనసేన పార్టీ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ హాయాంలో రోడ్లపై గుంతలు.. రైతాంగానికి చింతలు : ప్రత్తిపాటి

- గత పాలకులు ఐదేళ్లలో బాగుచేయలేని రోడ్లను .. కూటమిప్రభుత్వం ఏడాదిలో సరిచేసింది

- ఐదేళ్లలో రైతులకు టార్పాలిన్లు..స్ప్రేయర్లు.. సాగు పనిముట్లు ఇవ్వనివారు నేడు వ్యవసాయంపై మాట్లాడటం సిగ్గుచేటు

- మూడుపార్టీల శ్రేణులు ఐక్యంగా ఉండి పట్టుదల, పంతాలు వీడి ప్రజలకు, రాష్ట్రానికి మేలు చేయాలి

- కొండవీడు టెంపుల్ టూరిజం కేంద్రంగా అభివృద్ధి చెందితే,వ్యాపార.. వ్యవసాయ రంగాలపై ఆధారపడిన స్థానికుల ఆదాయం పెరుగుతుంది

- యడ్లపాడు మండలం లింగారావుపాలెం, చెంగిజ్ ఖాన్ పేటలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి.

- లింగారావుపాలెం %-% బోయపాలెం మధ్య రూ.2.40కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి.





చిలకలూరిపేట నియోజక వర్గం అక్షర విజేత
ఐదేళ్లలో కనీసం ఎక్కడా రోడ్లపై చిన్న గుంత పూడ్చనివారు, ఒక్క రైతు కుటుంబానికి అండగా నిలిచి ఒక్క ఎకరా దిగుబడి పెంచలేని వారు పనిచేస్తున్న ప్రజాప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆగ్రహం వ్యక్తంచేశారు.

గతంలో ముక్కూ, ముఖం తెలయని వారి నమ్మి మోసపోయిన గ్రామ ప్రజలు ఇప్పటికైనా తమ భవిష్యత్ తో పాటు, గ్రామాలు, రాష్ట్రాభివృద్ధిపై ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని ప్రత్తిపాటి హితవు పలికారు. గత పాలకులు తమ స్వార్థం చూసుకొని రోడ్లపై గుంతలు... రైతులకు చింతల్ని (కష్టాలు) కానుకగా అందించారన్నారు.

యడ్లపాడు మండలం లింగారావుపాలెం, చెంగిజ్ ఖాన్ పేట గ్రామాల్లో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి.. తొలుత లింగారావుపాలెం నుంచి బోయపాలెం వరకు రూ. 2.40 కోట్ల నాబార్డు నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని రైతుల ఇళ్లకు వెళ్లి, వారితో మాట్లాడి సాగు విధానాల్లో అనుసరించడానికి చంద్రబాబు ప్రవేశపెట్టిన పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఏర్పాటుచేసిన వేదిక వద్ద గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే లింగారావు పాలెం కేంద్రంగా చుట్టుపక్కలున్న అన్ని ప్రధాన గ్రామాలను కలుపుతూ రోడ్ల నిర్మాణం చేపట్టిన ఘనత కూటమిప్రభుత్వానిదేనని ప్రత్తిపాటి చెప్పారు. బోయపాలెం %-% లింగారావుపాలెం, యడ్లపాడు- లింగారావుపాలెం, ఫిరంగిపురం-లింగారావుపాలెం రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, త్వరలోనే నాదెండ్ల %-% లింగారావుపాలెం రోడ్డు కూడా పూర్తవుతుందన్నారు. జగన్ చేసిన అప్పులు తీర్చడంతో పాటు ప్రజల ఆదాయం పెంచి, సంక్షేమ..అభివృద్ధిని సమపాళ్లలో ప్రజలకు అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాన లక్ష్యమన్నారు.

కొండవీడు అభివృద్ధితో .. వ్యాపార, వ్యవసాయ రంగాలపై ఆధారపడిన వారి ఆధాయం పెరుగుతుంది.

ప్రముఖ పర్యాటక ప్రదేశమైన కొండవీడు కోటను జాతీయస్థాయిలో అభివృద్ధి చేస్తామని, కొండవీడును టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేసి, ఈ ప్రాంత ప్రజలు గర్వించేలా మారుస్తామని ప్రత్తిపాటి తెలిపారు. చారిత్రక ప్రాధాన్యమున్న కొండవీడు కోట అభివృద్ధితో, వ్యాపారం..వ్యవసాయంపై ఆధారపడి బతికే కుటుంబాలకు ఆదాయం పెరుగుతుందన్నారు. జాతీయ రహదారికి కొండవీడును అనుసంధానించే పనుల్ని ఎట్టిపరిస్థితుల్లో మార్చినాటికి ప్రారంభమయ్యేలా చూస్తామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. మూడు చెరువులు కొండపై ఉండటం కొండవీడు పర్యాటకాభివృద్ధికి ఎంతగానో దోహదపడు తుందన్నారు.

వైసీపీ హాయాంలో రైతులకు టార్పాలిన్లు, స్ప్రేయర్లు కూడా ఇవ్వలేదు..

నూతన సాగు విధానాలు అవలంబించే దిశగా రైతాంగాన్ని సన్నద్ధం చేసేందుకే ముఖ్యమంత్రి పంచసూత్రాలు ప్రవేశ పెట్టారన్న ప్రత్తిపాటి.. గత ప్రభుత్వంలో రైతులకు జరిగిన అన్యాయం, మోసం మాటల్లో చెప్పేది కాదన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రైతులకు టార్పాలిన్లు, తైవాన్ స్ప్రేయర్లు కూడా ఇవ్వలేకపోయిందన్నారు. రైతులు లాభదాయకమైన పంటల సాగుపై మొగ్గుచూపాల్సిన సమయం వచ్చిందని, కేంద్ర ..రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహకాలు, పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీసీఐ కొనుగోళ్లలో పత్తి రైతులు తెలియచేసిన సమస్యల్ని ఇప్పటికే ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనన్న ప్రత్తిపాటి, ఒకటో తేదీ నుంచి నిబంధనలు సరళతరం అవుతాయన్నారు. అర్హులకు అన్యాయం చేసి, అనర్హులకు పింఛన్లు ఇవ్వడంలో కూడా వైసీపీ ప్రభుత్వం పోటీ పడుతుందన్నారు. పుట్టినప్పటి నుంచి మరుగుజ్జుగా ఉన్న రాకేశ్ అనే యువకుడికి పింఛన్ మంజూరయ్యేలా చూడాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి అధికారుల్ని ఆదేశించారు.

**మన ఐక్యతే మన బలం.. పట్టుదలకు పోకుండా ప్రజలకోసం పనిచేయండి**

కూటమిపార్టీల ఐక్యత రాష్ట్రానికి, మనకు ఎంతో బలమని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల ఆలోచనలు, అభిప్రాయాలు గౌరవిస్తూ ప్రజలకోసం సమిష్టిగా పనిచేద్దామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఐదేళ్లు ఎంత నరకం చూశామో అందరికీ



తెలుసు నన్న ప్రత్తిపాటి.. కూటమిపార్టీల మధ్య కలహాలు, కంటగింపులకోసం వైసీపీ నాయకులు గోతికాడ నక్కల్లా ఎదురుచూస్తున్నారన్నారు. ఈ వాస్తవాన్ని గ్రహించి.. మూడుపార్టీల శ్రేణులు పట్టుదలకు పోకుండా ఐక్యంగా ప్రజలకోసం పనిచేయాలని ప్రత్తిపాటి హితవుపలికారు.

కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ జిల్లా నాయకులు పోపూరి వెంకయ్య, క్లస్టర్ ఇంచార్జి మద్దూరి శ్రీనివాస రెడ్డి, యూనిట్ ఇంచార్జి తోకల రాజేష్, గ్రామ అధ్యక్షులు సుధీర్, మండల రైతు అధ్యక్షులు లక్ష్మయ్య, ఎంపీటీసీ రాఘవయ్య, గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు, భాస్కర్, మాణిక్యారావు, కూటమి నాయకులు,అగ్రికల్చర్ అధికారులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి



అక్షర విజేత ఎమ్మిగనూరు
కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ రోడ్ ప్రమాద స్థలాన్ని చేరుకుని ఘటనను స్వయంగా పర్యవేక్షించిన ఎమ్మిగనూరు శాసన సభ్యులు డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి , అక్కడి పరిస్థితులను స్థానికులతో, అధికారులతో తెలుసుకున్నారు.రోడ్డు ప్రమాదం పై సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు సేకరించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి , ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణం మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.రెండు కార్లు ఢీకొన్న ఈ భయానక ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులతో సహా ఐదుగురు మృతి చెందడం ఎంతో బాధాకరమని ఎమ్మెల్యే డాక్టర్ బీవి జయనాగేశ్వర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు.మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు.

## సైనిక స్కూల్ ను సందర్శించిన ఎన్ సిసి అధికారులు





తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం నియోజకవర్గ పెంటపాడు మండలం అల్లంపురం లోని టి బి ఆర్ సైనిక్ స్కూల్లో ఎన్ సిసి ఉన్నత అధికారులు శనివారం సందర్శించారు. స్కూల్ ఎన్సిసి క్యాండిట్లు నుంచి గాడ్ ఆఫ్ హానర్ గౌరవాన్ని అందుకున్నారు. అమర్ జవాన్ విగ్రహానికి నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన జవాన్లను స్మరించుకున్నారు. పటిబి ఆర్ గ్రూప్ చైర్మన్ భోగేశ్వర రావు పరిరక్షణలో క్యాంపస్ లోని అనేక కీలక విభాగాలను పరిశీలించారు. వీటిలో ఎన్సిసి కార్యాలయం, వ్యాయామశాల, స్టూడెంట్స్ మెస్, ఎన్డీఏ అండ్ ఎస్ ఎస్ బి ట్రైనింగ్ గ్రౌండ్, రమ్య ఎంటర్ప్రైజెస్, గార్మెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ను వారు సందర్శించారు. సైనిక్ స్కూల్ ను సందర్శించిన వారిలో కాకినాడ ఎన్సిసి గ్రూప్ హెడ్ క్వార్టర్స్ గ్రూప్ కమాండర్ కర్నల్ రితిన్ మోహన్ అగర్వాల్, ఏలూరు 19వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ అమిత్ పాండే ఉన్నారు. స్కూల్ ఎన్ సి సి కేడెట్లు, విద్యార్థులతో అధికారులు మట్లాడి, వారి ట్రైనింగ్, భవిష్యత్ సైనిక అవకాశాలు, ఎన్ డి ఏ %-%ఎస్ ఎస్ బి సిద్ధత, క్రమశిక్షణ ప్రాధాన్యత వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు. వారి సందర్శన విద్యార్థుల్లో దేశభక్తి, సేవాభావం మరియు రక్షణ సేవలపై మరింత ఆసక్తిని పెంపొందించింది. కార్యక్రమంలో వివిధ జాతీయ స్థాయి ఎన్ సి సి క్యాంపుల్లో పాల్గొని అవార్డులు సాధించిన విద్యార్థులు బి. వేద శ్రీ, ఐ. హేమ చరణ్, జి. అంజలి దేవి, కె. సాయి మహేష్ కు కర్నల్ అమిత్ పండే గారి చేతులమీదగా అవార్డు లు ప్రధానం చేసారు. స్కూల్ ప్రిన్సిపాల్, ఏ ఓ నాగరాజు, ఏ ఎన్ ఓ ధనరాజు, శిక్షకులు మరియు సిబ్బంది కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.

## పోలవరం డిప్యూటీ ఎం పీ డీ వో గా తాతి విజయ కుమారి .



బుట్టాయగూడెం . అక్షర విజేత.
ఏలూరు జిల్లా పోలవరం మండల డిప్యూటీ ఎంపీడీవో (జి ఎస్ బ్ల్యూ ఎస్ అధికారిణి) గా తాతి విజయ కుమారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు . తాతి విజయ కుమారి పోలవరం మండలం లోని పాత పట్టిసీమ , గూటాల, పోలవరం పంచాయతీలలో కార్యదర్శి గా విధులు నిర్వహించారు. కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న తాతి విజయకుమారి కి డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి వచ్చి ఉన్నందున సదరు ఉత్తర్వులను ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు ఆమెకు అందించారు.దాంతో పోలవరం డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని సచివాలయాలను నిరంతరం పర్యవేక్షించి, ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో అందేలా కృషి చేస్తానని తెలిపారు.ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన తాతి విజయ కుమారి కి మండలం లోని కార్యదర్శులు మరియు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ఆఫ్రికా దేశానికి చెందిన మైలేస్ లీడర్ షిప్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ రవి ఆచార్యులు

**శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి కి డాక్టరేట్ అవార్డు ప్రధానం**

అక్షర విజేత మంత్రాలయం
యోగీంద్ర కళా మండపం లో ఆఫ్రికా దేశానికి చెందిన మైలేస్ లీడర్ షిప్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రవి ఆచార్యులు పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారికి డాక్టరేట్ ను ప్రదానం చేశారు.గతంలోను గుల్బార్గ, బళ్లారి యూనివర్సిటీలు వేర్వేరుగా రెండు డాక్టరేట్లు పొందిన పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారు..



## ఆదోనిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

**మండల జనరల్ బాడీ సమావేశంలో ఎంపీడీవో మరియు ఎంపీపీ గిరిజమ్మ కు వినతి**



అక్షర విజేత మంత్రాలయం
మండల భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు టి భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి లక్ష్మన్న నాయక్, ఏ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి ఎం. రాజు ఆధ్వర్యంలోమండల జనరల్ బాడీ సమావేశంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పిటిసి, గ్రామ సర్పంచులు కు మండలంలోని పరిష్కారం కానీ సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ఎంపీడీవో, మండలంలోని అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలను మంజూరు చేయాలి, అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇంటి నిర్మాణాలను తిరిగి ప్రారంభించాలి, ఇంటి నిర్మాణాలకు 5 లక్షల రుణాన్ని మంజూరు చేయాలి,ఆదోని జిల్లా కేంద్రంగా ప్రకటించే విధంగా సమావేశంలో మండల నాయకులు, అధికారుల మద్దతును కోరడం జరిగింది.

## పేదలకు సేవా చేయడమే దేవుడిచ్చిన వరం

**- టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి**

**- మాధవరం లో ఆర్కే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి క్యాంపు విజయవంతం**



అక్షర విజేత మంత్రాలయం
మాధవరం మరియు గ్రామీణ ప్రాంతాల ప్రజలు కంటి చూపు సరిగా లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులలో కంటి వైద్యులు డాక్టర్ హేమంత్ కుమార్ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మందికి పైగా శిబిరంలో ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవడం జరిగింది, 20సంవత్సరాలుగా మంచి అనుభవం కలిగిన డాక్టర్ ఎమ్మిగనూరులో ఆర్కే హాస్పిటల్ నందు దాదాపు వెయ్యికి పైగా కంటి ఆపరేషన్లు విజయవంతంగా చేయడం జరిగింది, ఆరోగ్యశ్రీ రాకముందు అనేకమంది నిరుపేదలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించి ప్రశంసలు పొందినటువంటి గొప్ప వ్యక్తి ,ఈ ఉచిత కంటి వైద్య శిబిరం కు హాజరైన మంత్రాలయం తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి క్యాంపులు పెట్టడం వల్ల ప్రజల నిరుపేదలు కంటి చూపు ద్వారా తమ జీవితాలు మెరుగు పడుతున్నాయని అన్నారు.పేదలకు సేవ చేయడం డాక్టర్ హేమంత్ కుమార్ ను అభినందించారు. అనంతరం శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ ఆనందరావు, హాస్పటల్ సిబ్బంది రాఘవేంద్ర, కుమార్, ఇక్బాల్, ఇస్మాయిల్, శాంతి ,కవిత, నటరాజ్ స్వామి, శేఖరు, గ్రామ కార్యదర్శి వేణుగోపాల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...



## జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మున్సిపల్ కమిషనర్ కు పట్టదా అంటున్న బి ఎస్ ఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రామతీర్థం అమ్రేష్



అక్షర విజేత ఎమ్మిగనూరు

ఐఎఫ్ టియు, ఏఐ టియుసి ఆధ్వర్యంలో గత 13 రోజుల నుండి ఎమ్మిగనూరు టౌన్ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా చనిపోయిన పారిశుద్ధ కార్మికుల భార్యలు కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు ఇవ్వాలని రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారికి బహుజన సమైక్య సమితి ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షుడు రామతీర్థం అమ్రేష్ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా రామతీర్థం అమ్రేష్ మాట్లాడుతూ రెండు వారాల క్రితమే జిల్లా కలెక్టర్ పారిశుద్ధ కార్మికులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశాలు పాస్ చేసిన ఎమ్మిగనూరు టౌన్ మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం దేనికి సంకేతం అన్నారు, తక్షణమే వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయాలన్నారు, లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆదోని డివిజన్ ఇంచార్జ్ సుమల చార్లెస్. బి ఎస్ ఎస్ నాయకులు ప్రసన్న మరియు బాధితులు, వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు

## టిట్కో గృహాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్







చిలకలూరిపేట అక్షర విజేత

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పేదవారికల టిడ్కో గ్రహాలు.. టిడ్కో గృహాల సమస్యలు పరిష్కారంపై మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక ఆదేశాల మేరకు 52 ఎకరాలలో ఉన్నటువంటి టిడ్కో గ్రహాలలో నివసిస్తున్న ప్రజల సమస్యలు స్వయంగా వినతి పత్రాల ద్వారా తెలుసుకున్న చైర్మన్ రఫాని .. సమస్యలను శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు

## దిత్వా తుఫాను: చిలకలూరిపేట పురపాలక సంఘం అప్రమత్తం

### -కంట్రోల్ రూమ్ ఏర్పాటుప్రజల ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు



చిలకలూరిపేటఅక్షర విజేత

దిత్వా తుఫాను దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు, చిలకలూరిపేట పురపాలక సంఘం ముందు జాగ్రత్త చర్యలను ముమ్మరం చేసింది. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఫిర్యాదులను స్వీకరించే నిమిత్తం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు. తేదీ: . నవంబర్. 30. 2025 నుంచే ఈ కంట్రోల్ రూమ్ పూర్తి స్థాయిలో పనిచేయనుంది. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించేందుకు సిబ్బందిని షిఫ్టుల వారీగా నియమించారు.

– కంట్రోల్ రూమ్ టెలిఫోన్ నెం: 08647-253994

భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా పట్టణంలో నీటి సరఫరా, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినప్పుడు లేదా ఎక్కడైనా చెట్లు కూలిపోవడం వంటి సమస్యలు తలెత్తినప్పుడు పట్టణ ప్రజలు వెంటనే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పురపాలక సంఘం కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## మామిడి కోటేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించిన, శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ .



తిక్కిరెడ్డిపాలెం అక్షర విజేత

ప్రత్తిపాడు మండలం తిక్కిరెడ్డిపాలెం గ్రామ వాస్తవ్యులు మామిడి కోటేశ్వరరావు (బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి) ఈనెల 15న స్వర్గస్తులైనారు. ఈరోజుపి వారి జ్ఞాపకార్థ కూడిక వారి స్వగృహం నందు ఏర్పాటు చేయగా వారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసిన శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్



## కుంగ్ ఫూ వంటి ఆత్మరక్షణ విద్యలపై యువత దృష్టి పెట్టాలి : ప్రత్తిపాటి









నరసరావుపేటఅక్షర విజేత

న్యూ మాంక్స్ కుంగ్ ఫూ ఆర్గనైజేషన్ లో శిక్షణ పొందిన శిక్షకులకు సినీ నటులు నరేశ్ తో కలిసి బ్లాక్ బెల్ట్స్ అందించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

ఆత్మరక్షణ విద్యల్లో కుంగ్ ఫూకు ఉన్న ప్రాధాన్యత, ఆదరణ ఎప్పటికీ తగ్గడం లేదని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తో పాటు, నరేశ్ వంటి సినిమా నటులు, ఇతరు రంగాలకు చెందిన ప్రముఖులు ఈ విద్యను ప్రోత్సహించడంలో విశేష కృషి చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటియువత ఈ విద్యపై ఆసక్తి పెంచుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం నరసరావుపేటలో న్యూ మాంక్స్ కుంగ్ ఫూ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన శిక్షకులకు మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ప్రముఖ నటులు నరేశ్ చేతులమీదుగా నిర్వాహకులు బ్లాక్ బెల్ట్ లు అందచేయించారు. బ్లాక్ బెల్టులు అందించిన అనంతరం ప్రత్తిపాటి విలేకరులు సమావేశంలో మాట్లాడారు. దక్షిణ భారతదేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులున్న మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ గా న్యూ మాంక్స్ కుంగ్ ఫూ ఆర్గనైజేషన్ నిలిచిందని ప్రత్తిపాటి తెలిపారు. అటువంటి సంస్థ నేటి యువతకు కుంగ్ ఫూ ను చేరువ చేయడం అభినందించాల్సిన అంశమన్నారు. అన్నిరంగాల్లో యువకులతో పోటీపడుతున్న నేటి యువతులు తమ స్వీయ రక్షణ కోసం కుంగ్ ఫూ, కరాటే వంటి విద్యలు నేర్చుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. నరసరావుపేటకు చెందిన ప్రముఖ నటి, దర్శకురాలు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డ్ గ్రహీత స్వర్గీయ శ్రీమతి విజయనిర్మల విగ్రహ ఏర్పాటుకు కుంగ్ ఫూ ఆర్గనైజేషన్ ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. విజయనిర్మల విగ్రహ ఏర్పాటుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా ప్రత్తిపాటి నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, గట్టినేని రమేష్, న్యూ మాంక్స్ కుంగ్ ఫూ నిర్వాహకులు తదితరులున్నారు.

## విద్యార్థుల్లోని క్రీడాప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో మేరీ శౌరీ విశేష కృషి చేశారు : ప్రత్తిపాటి

### - ఉపాధ్యాయురాలి పదవీవిరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీమంత్రి ప్రత్తిపాటి







లింగర పాలెం అక్షర విజేత

పదవీ విరమణ తర్వాత కూడా విద్యార్థులు, పాఠశాలల బాగోగులపై దృష్టి పెట్టే ఉపాధ్యాయులు అరుదుగా ఉంటారని, అలాంటి అతికొద్ది మందిలో శ్రీమతి మేడపల్లి మేరీ శౌరీలు ఉండటం సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు గర్వపడాల్సిన అంశమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. లింగారావుపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగిన మేరీ శౌరీ పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి.. ఆమె సత్కరించిన అనంతరం విద్యార్థులు, గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**పదవీ విరమణ రోజున కూడా పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరడం అభినందనీయం..**

వ్యాయామ ఉపాధ్యాయురాలిగా మేరీ శౌరీ విద్యార్థుల్లోని క్రీడా సామర్థ్యాలను గుర్తించి, వారిని ప్రోత్సహించడంలో విశేష కృషి చేశారని, ఆమె అందించిన సేవలకు గుర్తుగా కార్యక్రమానికి విచ్చేసిన సహచరులు, విద్యార్థులే నిదర్శనమని ప్రత్తిపాటి తెలిపారు. పదవి నుంచి రిటైరయ్యే రోజు కూడా ఆమె పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అంశాలను తన దృష్టికి తీసుకురావడాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు చెప్పారు. గ్రామాభివృద్ధి విషయంలో లింగారావుపాలెం గ్రామస్తులంతా ఒకే తాటిపై నిలవాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. లింగారావుపాలెం మహిళలకు రాజకీయ చైతన్యం ఎక్కువన్న ప్రత్తిపాటి. తెలుగుదేశం ఆవిర్భావం నాటి సంఘటనల్ని, నాడు వారు పార్టీపై చూపిన అభిమానాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు శ్రీనివాస రెడ్డి, పోపూరి వెంకయ్య, తోకల రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల మండల స్థాయి క్రీడ పోటీలు

అక్షర విజేత మెంటాడ: ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల మండల స్థాయి క్రీడా పోటీలు మెంటాడ జిల్లా పరిషత్ పాఠశాలలో ఈరోజు (శనివారం) ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలు మండల స్థాయి నుండి డివిజన్ స్థాయి, జిల్లాస్థాయి మరియు రాష్ట్రస్థాయి వరకు నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురాం అన్నారు. ఉపాధ్యాయులు క్రికెట్, ఉపాధ్యాయినీలు త్రో బాల్ ఆడడం జరుగుతుందని ఈ ఆటల వల్ల మానసిక ఉల్లాసము తో పాటు ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని డిప్యూటీ డిఇఓ మోహనరావు, ఎం ఈ ఓ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## మెంటాడ మండల సర్వసభ్య సమావేశం

అక్షర విజేత మెంటాడ:

అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రగతిని సాధించాలని మండల అధ్యక్షులు రెడ్డి సన్యాసినాయుడు అన్నారు. మండల పరిషత్ సమావేశ భవనంలో అధికారులు మరియు ప్రజాప్రతినిధులతో ఈరోజు (శనివారం) సర్వసభ్య సమావేశము జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ, విద్యుత్, ఆరోగ్య, పంచాయితీ, ఉపాధి, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఉపాధి హామీ ఆడిట్ బృందానికి అధికారులు ఉపాధి సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించి సమన్వయంతో వ్యవహరించాలని మండల అధ్యక్షులు రెడ్డి సన్యాసినాయుడు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ అరుణ కుమారి, ఎంపీడీవో సుదర్శన్ , సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి పాల్గొన్నారు.

